నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# సూర్యాపేట
బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES


సూర్యాపేటలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# జనంతో మమేకం
## బీఆర్ఎస్ అభ్యర్థులకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం

*బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. అభ్యర్థులు వాడవాడలా, గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మంగళవారం తిరుమలగిరి మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, అనంతగిరి మండలంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఎన్నికల ప్రచారంలో జనం గులాబీ జెండాలతో భారీ ర్యాలీ తీశారు.*

– తిరుమలగిరి/అనంతగిరి, నవంబర్ 7

6,7లో..


తిరుమలగిరి మండలం వెలిశాలలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే కిశోర్‌ను ఎత్తుకొని సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు


అనంతగిరి మండలం వెంకట్రామాపురంలో మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

# ప్రజలే మా బలం.. అభివృద్ధే మా ధ్యేయం
## ప్రశాంతతతో కూడిన నిరంతర ప్రగతికి పట్టం కట్టాలి

- పదేండ్లలో అద్భుతమైన అభివృద్ధి సాధించుకున్నం
- పెంచుకున్న సంపదను దోచుకునేందుకు ప్రగతి నిరోధకులు వస్తున్నారు
- అరాచక శక్తులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో పలు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

3లో..

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంపై కొండంత నమ్మకంతో బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్న ప్రజలే తమ బలమని, అభివృద్ధే తమ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మంగళవారం పలు సంఘాల ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటను పదేండ్లలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని, మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని కోరారు. ఎన్నికల వేళ అభివృద్ధి నిరోధకులు వస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీల నుంచి నాయకులు, కార్యకర్తలు మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 7

# మంద మెరిసె.. యలమంద మురిసె

- మంచి ఫలితాలిస్తున్న సబ్సిడీ గొర్రెల పథకం
- జిల్లాలో రెండు విడుతల్లో 18,096 యూనిట్లు పంపిణీ
- రూ.230.82 కోట్లు ఖర్చు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రస్తుతం మూడింతలు పెరిగిన గొర్రెల మంద
- ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తున్న గొల్లకురుమలు

IIIలో..



గొల్లకురుమలకు జీవనోపాధిని మెరుగుపర్చడమే కాకుండా మాంసం ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు ప్రభుత్వం రెండు విడుతల్లో గొర్రెల యూనిట్లు పంపిణీ చేయగా జిల్లాలో 18,096 మందికి అందాయి. వీటి కోసం సర్కారు రూ.230.82 కోట్లు వెచ్చించింది. 20 గొర్రెలతోపాటు ఒక పొట్టేలును యూనిట్‌గా ఇవ్వగా ప్రస్తుతం మూడింతలు పెరిగాయి. ఎప్పటికప్పుడు గొర్రెలను విక్రయిస్తూ గొల్లకురుమలు ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తున్నారు. గొర్రెలకు ప్రభుత్వం ఉచితంగా బీమా కల్పించడం, పశుగ్రాసానికి ఏర్పాటు చేయడం ఎంతో తోడ్పాటునిస్తున్నది. ఒకప్పుడు ఇతర పనుల మీద ఆధారపడి జీవనం సాగించిన వారు ప్రభుత్వం కల్పించిన గొర్రెల యూనిట్లతో సొంతంగా ఉపాధి పొందుతున్నారు.

– తిరుమలగిరి, నవంబర్ 7